# మనం

**అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా**

సోమవారం - 21 - సెప్టెంబర్ - 2026 : పేజీలు 8


## మంత్రి నారా లోకేష్ పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



- రాప్తాడులో పలు ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ జగదీష్
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా అధ్యక్షుడు ఎంఎస్‌రాజు, పరిటాల శ్రీరామ్
- బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపుపై ఎస్పీ సూచనలు

**అనంతపురం సెప్టెంబర్ 20 మనం బ్యూరో** : ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాప్తాడు పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ జగదీష్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 22న ఎన్టీఆర్, పరిటాల రవి కాంశ్య విగ్రహాల ఆవిష్కరణకు మంత్రి నారా లోకేష్ రానున్నారు.

మిగతా 2లో

# ఏమైంది 75/4 కబ్జా కథ?

**అనంతపురం, సెప్టెంబర్ 20 మనంన్యూస్:**

- రెండు రోజుల కిందట కుల, ప్రజా సంఘాల ఉద్రుత ఆందోళనలు
- ఎమ్మార్వో, ఆర్ఐ, విఆర్వోను తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్
- ఫేక్ పట్టా పుట్టించిన ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడిపై ఆగ్రహం
- నేడు కలెక్టర్‌కు పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదుకు మరికొందరు సన్నాహాలు
- కలెక్టర్ చర్యలపై సర్వత్ర ఉత్కంఠ
- ఇది కంచికి చేరుతున్న అనంత కబ్జా కథలు!? (కథనం-1)

ఆశించిన సొమ్ము ఇస్తామ్, రాజకీయ అండ దండ ఉంటాయని అభయం ఇస్తే చాలట. ఏమైనా, ఏ పనైనా అలా అలా చేసుకుని ముందుకు పోతున్నారట కొందరు రెవెన్యూ అధికారులు. తప్పు చేస్తే జిల్లా అత్యున్నత అధికారి కలెక్టర్ చర్యలు తీసుకుంటారన్న ఇసుమంతైన భయం లేకుండా అడ్డదిడ్డపు విధులు నిర్వహిస్తున్నరన్న విమర్శలు మూట కట్టుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే జీతం చాలాదన్నట్లు పైపై వచ్చే రూ, లక్షల రూపాయులకు నోళ్లు వెళ్లబెట్టి మరి చేతులు ఛాస్తున్నారని స్పష్టంగా తెలుస్తుంది. ఉదాహరణకు అనంతపురం పరిధిలోని సర్వే నంబర్ 75/4, 189/3వ లెటర్ లోని ఎకరాల భూమిని, అది కూడా దాదాపు 40 ఏళ్లు హక్కుదారులకు తెలియకుండా ఫేక్ పట్టా కు సహకరించి వన్ బి అడంగల్ లెక్కించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.






**ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే ...** అనంతపురంలో సంచలనం రేపిన సర్వే నంబర్ 75/4, 189/3 భూ కబ్జా కథ ఏమైంది? రెండు రోజుల కిందట కుల సంఘాలు, ప్రజా సంఘాలు రోడ్డెక్కి చేసిన ఉద్రుత ఆందోళనలు ఏమయ్యాయి? అనే ప్రశ్నలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారాయి. ఈ భూమికి ఫేక్ పట్టా సృష్టించి కబ్జా చేయడానికి సహకరించిన ఎమ్మార్వో, ఆర్ఐ, విఆర్వోలను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేసిన విషయం అందరికీ విధితమే. అంతేకాదు, ఈ ఫేక్ పట్టా వెనుక ఉన్న ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు చిదంబర దొరపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఆందోళన జరిగి రెండు రోజులు గడుస్తున్నా అధికారులపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు వాపోతున్నారు. దీంతో నేడు జరగ బోయే కలెక్టర్ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆ కుల ప్రజా సంఘా లతో పాటు మరికొందరు బాధితులు కలెక్టర్ కు నేరుగా ఫిర్యాదు చేసేందుకుసన్నాహాలుచేస్తున్నట్లు తెలుస్తోంది. అలాంటిదే మరొకటి...

**సర్వే నెంబర్ 269లో అనంత సోదరులకు తొత్తుగా!?** బుక్కరాయసముద్రం రేకులకుంటకు చెందిన

మిగతా 2లో

**ప్రపంచంలోనే మన దేశాన్ని పట్టు ఉత్పత్తులలో**

# అగ్రగామిగా నిలుపుదాం

**77వ కేంద్ర సిల్క్ బోర్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**






**అనంతపురం,(బెంగళూరు), సెప్టెంబర్ 20 మనంన్యూస్ బ్యూరో :** కర్ణాటక రాజధాని బెంగళూరులోని డా. బాబు రాజేంద్ర ప్రసాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కేంద్ర సిల్క్ బోర్డు 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో కేంద్ర సిల్క్ బోర్డు సభ్యులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఆదివారం



మిగతా 2లో

# బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**పరిగి సెప్టెంబర్ 20. (మనంన్యూస్) :** మండలంలోని గ్రామీణ ప్రాంతాల రహదారి సౌకర్యాన్ని మెరుగుపరిచే దిశగా మరో ముందడుగు పడింది. ఊటుకూరు రోడ్డు నుంచి ఎర్రగుంట, తిరుమల దేవరపల్లిమీదుగాపైడేటి వరకు రూ. 2.10 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత భూమిపూజ చేశారు. ఎర్రగుంట క్రాస్ వద్ద ఆర్డీటీ ఇళ్ల సమీపంలో

- పైడేటి, ఎర్రగుంట, తిరుమలదేవరపల్లి గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం
- పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలి
- మంత్రి సవిత

నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సవిత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మూడు గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం...కొత్తగా నిర్మించనున్నబీటీ రహదారితో పైడేటి, ఎర్రగుంట, తిరుమలదేవర పల్లి గ్రామాలప్రజలకురాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ప్రస్తుతం

మిగతా 2లో



# ఏమైంది 75/4 కబ్జా కథ?

సర్వే నెంబర్ లో 269లో ఒక రైతు ఉమ్మడి కుటుంబానికి సంబంధించి 7.23 ఎకరాలు ఉంది. అలాగే ఆ ప్రాంతంలోనే అనంత సోదరులకు ఓ మూడు ఎకరాలు ఉంది. అయితే మన రెవెన్యూ వారు రాజకీయ పెద్దల పట్ల అమిత ప్రేమ చూపి అదనంగా 30 సెంట్ల మిగులు భూమిని వారి పరం చేశారు. ఇది చాలదన్నట్లుగా పూర్వకాలపు ప్రైవేట్ పట్టా కలిగిన ఓ రైతు కుటుంబానికి అన్యాయం చేసేలా ప్రస్తుతం పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. ఈ నిజమైన రైతు కుటుంబానికి సంబంధించిన దాదాపు ఎకరాకు పైగా ఆన్లైన్ చేయకుండా రెవెన్యూ వారు కబ్జా చేసిన అనంత సోదరుల కు దాసోహంగా విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తమ భూమిని ఆన్లైన్ చేయమని రికార్డ్ మూలకంగా ఆ రైతు ఉమ్మడి కుటుంబం ఏళ్ల తరబడి కాళ్లు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న జాప్యం చేస్తూ ఉండడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అందుకు సంబంధించిన మొత్తం వివరాలను, ఆ రెవెన్యూ వారు చేస్తున్న వక్ర పనులను, సంపాదించినఅక్రమాస్తులను ఒక్కొక్కటివెలుగులోకి తెచ్చేప్రయత్నం చేస్తాము. అధికార అండతో జరుగుతున్న ఈ అనంత కబ్జా కథలు ఇప్పుడు కంచికి చేరుతున్నాయా? లేక మరో మలుపు తిరుగుతాయా? అనేది వేచి చూడాలి.

# బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

రహదారి సౌకర్యం కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు తొలగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి రాకపోకలు మెరుగు పడనున్నాయి. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, ప్రజలు వివిధ అవసరాల కోసం రాకపోకలు సాగించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా మారనుంది.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులు... ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.10 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాల ప్రకారం చేపట్టాలని, పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

రహదారి పూర్తయితే గ్రామాలకు మరింత ప్రయోజనం... బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే పైడేటి, ఎర్రగుంట, తిరుమలదేవరపల్లి గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ప్రయోజనం కలగనుంది. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి సమస్యలతో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నందుకు ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు పనులు త్వరగా పూర్తయితే విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు



# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న వైఎస్సార్సీపీ నాయకులు

**గుడిబండ, సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** గుడిబండ మండలంలోని టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన నామకరణ మహోత్సవ కార్యక్రమంలో మడకశిర వైఎస్సార్సీపీ పార్టీ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప , రాష్ట్ర వక్కలిగా అధ్యక్షులు నళిని రంగే గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ పాల్గొన్నారు. కుంబరా నాగేపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు కృష్ణమూర్తి మనవరాలి నామకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించి, ఆ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా బూత్ కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్, గుడిబండ మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే మన దేశాన్ని పట్టు ఉత్పత్తులలో అగ్రగామిగా నిలుపుదాం

ఈ కార్యక్రమానికి కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ , కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు ( ఎంఎస్ ఎం ఈ ), కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీఅంబికాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో పట్టుగూళ్ల ఉత్పత్తిని విస్తృతస్థాయిలో పెంచి, ప్రపంచంలోనే మన దేశాన్ని పట్టు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పట్టు రైతులసమస్యలనుతెలుసుకుని,వారికి అవసరమైన సహాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పట్టు పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.







# గణేష్ శోభాయాత్రలో మత సామరస్యం..

– బేగ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ

– హిందూ–ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సేవా కార్యక్రమం



**హిందూపురం (మనంన్యూస్):** పట్టణంలో ఆదివారం నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం, పానీయాలను పంపిణీ చేస్తూ మానవతా సేవను చాటుకున్నారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొనే భక్తులు, ప్రజల సౌకర్యార్థం సాదిక్ బేగ్ (బేగ్ బ్రదర్స్) ఆధ్వర్యంలో అన్నప్రసాదం, పానీయాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జన వేడుకల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, పానీయాలను అందించారు. గంటల తరబడి శోభాయాత్రలో పాల్గొనే భక్తులకు ఇబ్బంది కలగకుండా సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఆహారం, పానీయాలను అందించారు. సేవా కార్యక్రమానికి పలువురి సహకారం... హెచ్ఎండీ ముజాహిద్ భాయ్, నేషనల్ ప్రెసిడెంట్, ఐహెచ్ఆర్పీసీ, మదీనా ఇంతియాజ్ భాయ్, ఏపీ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ, ఐహెచ్ఆర్పీసీ, గోరు సలీం, ఏపీ స్టేట్ కన్వీనర్, ఐహెచఆర్పీసీ,అయూబ్ భేగ్ తదితరుల సూచనలు, సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా సేవ.. గణేష్ నిమజ్జన వేడుకలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా పరస్పర సోదరభావం, మానవతా విలువలను చాటేలా సాగాయి. వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఒకరికొకరు సహకరిస్తూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొంటుండగా, భక్తులకు అన్నప్రసాదం, పానీయాలు అందించడం ద్వారా సాదిక్ బేగ్, బేగ్ బ్రదర్స్ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు, యువత, మహిళలు, చిన్నారులు అన్నప్రసాదం, పానీయాలను స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పలువురు పేర్కొన్నారు. మానవతా సేవే లక్ష్యంగా.. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల సమయంలో ప్రజలకు, భక్తులకు అవసరమైన సహాయాన్ని అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరికీ సేవ చేయాలనే ఉద్దేశంతో అన్నప్రసాదం, పానీయాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. హిందూపురంలో గణేష్ నిమజ్జన వేడుకలు వైభవంగా కొనసాగుతున్న సమయంలో భక్తులకు ఆహారం, పానీయాలు అందిస్తూ నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. పండుగ వేళ పరస్పర సహకారం, సోదరభావం, మానవతా విలువలను చాటేలా కార్యక్రమం సాగింది.

# మంత్రి నారా లోకేష్ పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

ఈ నేపథ్యంలోజిల్లా ఎస్పీ జగదీష్ రాప్తాడులోని పలు ప్రాంతాలను పరిశీలించారు. రాపాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎంఎస్ రాజులతో ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. విగ్రహాల ఆవిష్కరణ, కార్యకర్తల సమావేశ ప్రాంగణం, భోజన ఏర్పాటు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ?ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ మంత్రిపర్యటన నేపథ్యంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కార్యక్రమానికి భారీగా ప్రజలు, పార్టీ శ్రేణులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు పరిటాల సునీత,



పరిటాల శ్రీరామ్, ఎమ్.ఎస్.రాజు మాట్లాడుతూ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవాన్ని దిగ్విజయం చేసేందుకు అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి చేశామన్నారు. ఈకార్యక్రమానికి వేలాదిగాకార్యకర్తలు,అభిమానులు తరలిరానున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు...

# విద్యుత్ షాట్ షర్కుట్‌తో భేకరి దగ్ధం.10 లక్షలు ఆస్తినష్టం..

**గుడిబండ సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** మండల కేంద్రమైన గుడిబండలో ఉన్న లక్ష్మీ అయ్యంగార్ బేకరీ శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తగిలి అందులో ఉన్న బేకరీ సామాగ్రిలు ఫ్రిడ్జ్ సోకేష్ షట్టర్ రేకులు తదితర తినుబండారమంత కాలి బూడిదై మంటలు బయటికి వ్యాపిస్తుండగా అక్కడే వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రతిరోజు పూజలు చేస్తున్న పలువురు యువకులు కనుగని వెంటనే బేకరీ యజమానికి సమాచారం అందించడమే గాక ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించి ఫైర్ ఇంజన్ వచ్చేలోపు జెసిబి తో మండుతున్న సామగ్రిని పెరికివేసి ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పినట్లు స్థానికులు తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు 8 లక్షల నుండి పది లక్షల వరకు ఆస్తి వాటిలినట్లు బేకరీ యజమాని కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



తాను ఎక్కడో కర్ణాటక రాష్ట్రం హాసన్ మంచి గుడిబండకు వచ్చి సుమారు 15 సంవత్సరాల నుండి బేకరీ ని పెట్టుకొని నడుపుకుంటూ తద్వారా వచ్చిన డబ్బుతో తన కుటుంబాన్ని పోషించుకుంటుండే క్రమంలో శనివారం రాత్రి ఉన్న పలంగా విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ తగిలి మొత్తం ఖాళీ బూడిద కావడంతో తాను దిక్కు తోచని స్థితిలో పడ్డానని దీంతో తన కుటుంబశీ కోలుకోలేక బజారు పడే అవకాశం ఉందని. ప్రభుత్వం స్పందించి విద్యుత్ అధికారులనిర్లక్ష్యంతోనే ఇలాంటిప్రమాదం జరిగిందని ఈషార్ట్ సర్క్యూట్ ఎలా జరిగింది అనే దానిపై అధికారులువిచారణజరిపిబాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొని నాకు వారి నుండి నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై గుడిబండ పోలీస్‌స్టేషన్ స్థానిక తాసిల్దార్ కు. కూడా ఫిర్యాదు చేస్తానని బేకరీ యజమాని కుమార్ తెలిపారు.

# ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రాధాన్యత..

## రూ.40 లక్షలతో అయోధ్య రామ మందిర నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి సవిత..



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 20 మనంన్యూస్ :**
పెనుకొండ నియోజకవర్గంలో ఆధ్యాత్మిక, ధార్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలో టీటీడీ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న అయోధ్య రామ మందిరానికి ఆదివారం మంత్రి సవిత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం సాకారం కావడం దేశ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. అదే స్ఫూర్తితో పెనుకొండ నియోజకవర్గంలోనూ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా టీటీడీ నిధులతో నాలుగు మందిరాలు మంజూరయ్యాయని, అందులో భాగంగా సోమందేపల్లిలో రూ.40 లక్షలతో రామ మందిర నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. 10 సెంట్ల స్థలంలో రామ మందిరం నిర్మాణం చేపడుతున్నామని, టీటీడీ ద్వారా రామ మందిర నిర్మాణానికి భూమిపూజ నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా టీటీడీ ద్వారా త్వరలో 16 భజన మందిరాలకు అనుమతులు రానున్నాయని, అనుమతులు వచ్చిన వెంటనే వాటి నిర్మాణాలను పూర్తి చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు మంత్రి వివరించారు. పరిగి వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.1.08 కోట్లు, వడిగేపల్లి అమ్మవారి గోపురం నిర్మాణానికి రూ.20 లక్షలు, మరువపల్లి ఆంజనేయస్వామి ఆలయానికి రూ.20 లక్షలు, పెనుకొండ ఐముఖేశ్వర స్వామి దేవాలయానికి రూ.3 కోట్లు, వానవోలు రంగనాథ స్వామి దేవాలయానికి రూ.2 కోట్లు, రాగిమేకల పల్లి ఆంజనేయస్వామి ఆలయానికి రూ.80 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని, త్వరలో రూ.3 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని మంత్రి సవిత తెలిపారు. అదేవిధంగా చాలకూరు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిను నవంబర్ నాటికి అంతా పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉప్పర సగర కమిటీ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు,హిందూపురంపార్లమెంటు కార్యవర్గ సభ్యులు నీరుగంటిచంద్రశేఖర్ , మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి,నాయకులు సిద్దలింగప్ప,చాకర్లపల్లి కురుబ శ్రీరాములు,పెదకోడిపల్లి నరసింహమూర్తి, మురళి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామనామ సంకీర్తన కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తాం..



**ధర్మవరం సెప్టెంబర్ 20, మనంన్యూస్ :** శ్రీరామ దండు ఆధ్వర్యంలో ప్రతి హిందువు ఇంట్లో రామనామ తారకమంత్రాన్ని 108 సార్లు నిర్వహించే బృహత్తర కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తామని శ్రీరామ దండు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం శ్రీరామదండు ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీరామనామ తారక మంత్ర కార్యక్రమాన్ని స్థానిక ఎస్బిఐ కాలనీలోని కొప్పరం గౌరీ శంకర్ నివాసంలో 93వ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక హిందువు ఇంట్లో శ్రీరామ నామ తారకమంత్రాన్ని 108 సార్లు పట్టించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి హిందువులోనూ ఆధ్యాత్మికతను పెంపొందించడమే ధ్యేయంగా ఈ బృహత్కర ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గత 93 వారాలుగా శ్రీరామదండు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన శ్రీరామదండు సభ్యులకు, రామనామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించిన గృహస్తులకు శ్రీరామ దండు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో శ్రీరామదండు కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ దండు నిర్వాహకులు, అన్నమయ్య సేవా మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పంది ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

## బహుజన సమాజ్ పార్టీ అనంతపురం జిల్లా యూనిట్



**అనంతపురం, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై గత కొంతకాలంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆయనను "కల్పిత నాయకుడు" అని పేర్కొంటూ పుస్తకం రచించి దాన్ని రిలీజ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్న తెలంగాణకు చెందిన హమరా ప్రసాద్ ( అలియాస్ తుమారా ప్రసాద్, పంది ప్రసాద్) పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతపురం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాలు మరియు రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ స్థానిక పోలీస్ స్టేషన్లలో హమరా ప్రసాద్‌పై ( అలియాస్ తుమారా ప్రసాద్, పంది ప్రసాద్)కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనంతపురం నియోజకవర్గం నాయకులు అనంతపురం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా అధ్యక్షులుకాసానినాగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అంకె కుళ్లాయప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు న్యాయవాది హరిప్రసాద్, అనంతపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంచె గోపాలు, అధ్యక్షుడు తిరుమలయ్య, నగర అధ్యక్షులు రాజశేఖర్, నగర ఉపాధ్యక్షులు గఫూరు, నగర ప్రధాన కార్యదర్శి జిలాన్‌బాషా, మహిళా నాయకురాలు నాగరత్నమ్మ తదితరనాయకులుపాల్గొన్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత. ఆయనపై ఇలాంటి కల్పిత, అనుచిత వ్యాఖ్యలు చేయడం, పుస్తకాలు రచించడం కేవలం వ్యక్తిగత అవమానం మాత్రమే కాదు. ఇది రాజ్యాంగ విలువలపై, జాతీయతపై దాడి. ఇలాంటి చర్యలు నేరాలకు దారితీస్తాయి. దేశద్రోహ స్వభావం కలిగినవి కావున, ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అంబేద్కరిజం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడుతున్న బహుజన సమాజ్ పార్టీ ఇలాంటి దుష్ప్రచారాలను ఎప్పటికీ సహించదు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కేసులు నమోదు చేసి, హమరా ప్రసాద్ (అలియాస్ తుమారా ప్రసాద్, పంది ప్రసాద్) పై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

## - దేవాలయం పూజారప్ప సిద్దలింగేశ్వరశివకుమార్ స్వామిలు



**అమరాపురం, సెప్టెంబర్ 20,మనంన్యూస్:** అతి పురాతనమైన, నొళశీబరాజులు పాలించిన దక్షిణ భారత దేశంలోనే ఎక్కడ కూడా లేనివిదంగా శివుడు మనిషి ఆకారంలో కొలువైన ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారికి బాద్రపద మాసం రెండవ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర, శివకుమార్ స్వామిలు తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి, పంచామృతభిషేకం నిర్వహించి, వివిధ పూలు, పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళ హారతినిచ్చి, భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతావాసులే కాక, కర్నాటక, ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతమ్ లక్ష్యం

## జిఎం శేఖర్, పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ లోకి 150 కుటుంబాలు చేరిక..



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 20 మనంన్యూస్ :**
ఏపీలోబిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి పార్టీ పనిచేస్తుందని, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం సోమందేపల్లి మండల కేంద్రంలోనిలక్ష్మి వెంకటేశ్వర కల్యాణ మండపం లో బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ యువ నాయకుడు పార్థసారధి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం నుండి సుమారు 150 కుటుంబాలు స్వచ్ఛందంగా వారి సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ప్రతి ఒక్కరికి బిజెపి పార్టీ కండువా కప్పి, పూలమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యువనేత పార్థసారధి రెడ్డి బిజెపి ఒక పార్టీ కాదని, ఒక కుటుంబం అన్నారు. పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరుసోదర,సోదరీమణులుఅన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణలకు పలు రాష్ట్రాలలో ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందన్నారు. ఇప్పటికే ఇరవై ఒక రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. ఏపీలో కూడా బిజెపి ముందుకు తీసుకురావడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. అదే సమయంలో సత్యసాయి జిల్లాలో భవిష్యత్తులో బిజెపి పార్టీకి పెద్ద ఎత్తున ఆదరణ ఉంటుందన్నారు. రారు ఉన్న స్థానిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తామన్నారు. బిజెపిని అంచలంచెలుగా అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కూనిగిరి నీలకంఠం, జిల్లా ప్రధాన కార్యదర్శి తలమర్ల హరికృష్ణ, కన్వీనర్ మంజూ, వేదవ్యాస్ పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు పాల్గొన్నారు



# రాయితీతో ఉలవ విత్తనాలు పంపిణీ

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి మురళి కృష్ణ

**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** మండలంలోని రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగును ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా 80% ప్రభుత్వ రాయితీతో ఉలవలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు. ఉలవ సాగుతో రైతులకు అదనపు ఆదాయం లభించడంతోపాటు నేల సారవంతం మెరుగుపడుతుందని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి శాస్త్రీయ పద్ధతిలో సాగు చేసి అధిక దిగుబడును పొందాలని రైతులకు సూచించారు. ఉలవలు కావలసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు తో ఆయా గ్రామాలకు సంబంధించిన రైతు సేవ కేంద్రాలలో సంప్రదించి పేర్లను నమోదు చేసుకుని రాయితీపై ఉలవల విత్తనాలను పొందాలని ఆయన సూచించారు. ఉలవ విత్తనాల పూర్తి ధర కిలో 74 రూపాయలు కాగ 80% రాయితీ తో 59.20 ఫోను రైతుల వాటా కిలో కు14.80 మాత్రమే చెల్లించి, 10 కేజీల బ్యాగుకు రైతు వాటా 148 రూపాయలు చెల్లించి ఉలవ విత్తనాలను పొందవచ్చని వ్యవసాయ అధికారి తెలిపారు.

## ఆలదపల్లి గ్రామం విశ్రాంత ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి మనవడి నామకరణం మహోత్సవం

**హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న**



**అమరాపురం, సెప్టెంబర్ 20,మనంన్యూస్:** అమరాపురం మండలం, ఆలదపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణమూర్తి మనవడి నామకరణ మహోత్సవ వేడుకల్లో స్థానిక మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న హాజరై చిన్నారిని ఆశీర్వదించి, ఇరు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.తమ ఆహ్వానం మన్నించి తమ మనవడు నామకరణ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి, టిడిపి, కాంగ్రెస్ నాయకులు,తదితరులు బంధువులు పాల్గొన్నారు.

## అక్రమంగా బెంగళూరుకు తరలిస్తున్న కలప లోడు వాహనం స్వాధీనం

– మడకశిర అటవీశాఖ ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రెడ్డి




**మడకశిర, సెప్టెంబర్ 20,మనంన్యూస్:** కర్నాటకలోని పావగడ నుండి మడకశిర మీదుగా బెంగళూరుకు అక్రమంగా తరలిస్తున్న కలప లోడు వాహనంను ఆదివారం స్వాధీనం చేసుకున్నట్లు మడకశిర అటవీశాఖ రేంజర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పావగడ నుండి మడకశిర పట్టణశీ మీదుగా బెంగళూరుకు అక్రమంగా తరలిస్తున్న కలపను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్థానిక ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బంది కలసి దాడులు నిర్వహించి కలప తరలిస్తున్న వాహనమును సీజ్ చేశారు. దర్యాప్తును ముమ్మరం చేసినట్లు అటవీశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## నేడు మడకశిరలో జరిగే సీసీ రోడ్లు ప్రారంభోత్సవంనకు తరలి రండి

– అమరాపురం నుండి మడకశిర కు భారీ బైక్ ర్యాలీ

– సింగల్ విండో అధ్యక్షుడు గణేష్

**అమరాపురం, సెప్టెంబర్ 20,మనంన్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మడకశిర నగరపంచాయతీ పరిధిలో నిర్మించిన సీసీ రోడ్లును నేడు సోమవారం ప్రారంభోత్సవ కాయక్రమానికి అమరాపురం నుండి మడకశిరకు చేపట్టిన భారీ బైక్ ర్యాలీకి కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాల్సిందిగా అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్ గణేష్ తెలిపారు.ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ నేడు జరగబోయే మడకశిర మున్సిపల్ పరిధిలోని సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు హాజరవుతారన్నారు. కావున అమరాపురం మండలంలోని టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ తమ మోటర్ సైకిళ్ళ లో భారీ సంఖ్యలో తరలిరావాల్సిందిగా గణేష్ కోరారు.



## భారతీయ ఆహారపు అలవాట్లలో రొట్టెకు ప్రత్యేక స్థానం



– పాఠకుల కోసం "మనం" ప్రత్యేక కథనం

**మడకశిర,సెప్టెంబర్ 20, మనంన్యూస్:** భారతీయ ఆహారపు అలవాట్లలో ప్రత్యేక స్థానం ఉండడంతో పాఠకుల కోసం "మనం" ప్రత్యేక కథనం. దాదాపు ప్రతి ఇంట్లో రోజూ రొట్టెలను తయారు చేసి తింటుంటారు. సాధారణంగా గోధుమ పిండి రొట్టెలే ఎక్కువగా వాడు తున్నప్పటికీ, రాగి, జొన్న, మొక్కజొన్న, బజ్రా వంటి ఇతర ధాన్యాలతో తయారయ్యే రొట్టెలు కూడా ఆరోగ్యపరంగా మంచి ప్రయోజనాలను అందిస్తాయి. అయితే ప్రతి రొట్టె అందరికీ సమానంగా మేలు చేయదు. వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, జీర్ణశక్తి, జీవనశైలిని బట్టి సరైన రొట్టెను ఎంచుకోవడం చాలా అవసరం. రాగి రొట్టె: బరువు తగ్గడంలో సహాయకారి రాగి పిండితో తయారయ్యే రొట్టెలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో కాల్షియం, ఫైబర్ సమృద్ధిగా ఉండటంతో ఎముకలను బలపరచడంలో సహాయపడుతుంది. అలాగే ఎక్కువసేపు ఆకలి వేయకుండా కడుపు నిండిన భావన కలిగిస్తుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఎంపికగా భావిస్తారు. అయితే కిడ్నీలో రాళ్లు లేదా థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు రాగిని పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.జొన్న రొట్టె: మధుమేహ నియంత్రణకు ఉత్తమం...జొన్న రొట్టె ఆరోగ్యకరమైన ఆహారంగా ప్రసిద్ధి చెందింది. ఇది గ్లూటెన్ రహితమైన ధాన్యం కావడంతో జీర్ణానికి తేలికగా ఉంటుంది.ఇందులో అధికంగా ఉండే పీచు పదార్థం రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా సహాయపడుతుంది. అందువల్ల మధుమేహంతో బాధపడేవారికి జొన్న రొట్టె మంచి ఎంపికగా భావిస్తారు. అదేవిధంగా బరువు తగ్గాలనుకునేవారికి కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది.మొక్కజొన్న రొట్టె: కళ్లకు, చర్మానికి మేలు...మొక్కజొన్న పిండితో చేసిన రొట్టెలు కళ్ల ఆరోగ్యం, చర్మ కాంతిని మెరుగుపరచడంలో సహాయపడతాయని చెబుతున్నారు. ఇవి గ్లూటెన్ రహితమైనవి కావడంతో జీర్ణక్రియకు కూడా అనుకూలంగా ఉంటాయి. అయితే మొక్కజొన్నలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండటంతో మధుమేహ వ్యాధిగ్రస్తులుమితంగాతీసుకోవడం మంచిది.బజ్రా రొట్టె: ఐరన్, ప్రోటీన్ సమృద్ధిగా బజ్రా లేదా సజ్జల పిండితో తయారయ్యే రొట్టెల్లో ఐరన్, ప్రోటీన్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. అయితే జీర్ణశక్తి బలహీనంగా ఉన్నవారు రాత్రిపూట బజ్రా రొట్టెలు తినకుండా ఉండటం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.గోధుమ రొట్టె: రోజువారీ ఆహారానికి సరైనది.గోధుమ రొట్టెను రోజువారీ ఆహారంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇందులో ఫైబర్, బి-కాంప్లెక్స్ విటమిన్లు పుష్కలంగా ఉండటంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. సాధారణంగా ఆరోగ్యవంతులైన వారికి ఇది మంచి ఎంపిక. అయితే ఐబిఎస్ (ఇరిటబుల్ బౌయల్ సిండ్రోమ్) లేదా సీలియాక్ వ్యాధి ఉన్నవారు గోధుమ రొట్టెలను అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.



**సమాచార సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**తమ్మడేపల్లి**
**అమరాపురం**
**మండలం.**

## రూ.1.65 లక్షలకు సిద్ధి వినాయక లడ్డూ వేలం.. దక్కించుకున్న సందా రవి

- **రూ.52 వేలకు స్వామివారి కలశం వేలం..ఉట్టి చంద్ర మౌళికి సొంతం**
- **లక్కీ డ్రాలో బుల్లెట్ బైక్, ఎలక్ట్రిక్ స్కూటీ, గోల్డ్ కాయిన్ బహుమతులు**

**ధర్మవరం సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర అలంకార విఘ్నేశ్వర స్వామివారి ఉత్సవాలను ఏడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నిమజ్జనాన్ని పురస్కరించుకుని లడ్డూ, స్వామివారి కలశం వేలంతో పాటు లక్కీ డ్రా నిర్వహించారు.చేనేత నాయకుడు సందా రాఘవ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో నిర్వహించిన లడ్డూ వేలంలో సందా రవిరూ.1,65,000లకు లడ్డూను దక్కించుకున్నారు. స్వామివారి కలశాన్ని ఉట్టి చంద్ర మౌళి రూ.52,000లకు దక్కించుకున్నారు. లక్కీ డ్రాలో ఆకట్టుకున్న బహుమతులు... భక్తుల నుంచి రూ.100 టోకెన్ తీసుకుని, ఆ మొత్తాన్ని స్వామివారి కార్యక్రమాలకు వినియోగించేలా లక్కీ డ్రా నిర్వహించారు. ఇందులో మొదటి బహుమతిగా హంటర్ బుల్లెట్ బైక్‌ను భవ్యశ్రీ, రెండో బహుమతిగా ఎలక్ట్రిక్ స్కూటీని దివ్యశ్రీ గెలుచుకున్నారు. మూడో బహుమతిగా గోల్డ్ కాయిన్ అందించారు. భక్తుల సమక్షంలో చిన్నారులతో లక్కీ డ్రా టోకెన్లను తీయించారు.కులమతాలకు అతీతంగా ఉత్సవాలు.... ఈ సందర్భంగా చేనేత నాయకుడు సందా రాఘవ మాట్లాడుతూ.. సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు దాదాపు 20 ఏళ్లుగా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పండుగ కొత్తపేటకే పరిమితం కాకుండా ఈసారి ధర్మవరం నియోజకవర్గవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకుందని



హర్షం వ్యక్తం చేశారు. త్రినేత్రి రెస్టారెంట్ యజమాని భానుప్రియ మాట్లాడుతూ.. ఈ ఉత్సవాలను కులమతాలకు అతీతంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 20 మనం న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచిం చారు. క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్‌పోర్టల్ హెచ్టిటిపిఎస్ :// పిజిఆర్ఎస్ .ఏపీ.గవర్నమెంట్.ఇన్ /హోమ్ / క్యూఆర్ గ్రీవాన్స్ ఫీడబాక్‌కుచేరుతుందని అన్నారు.అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.పి.జి.ఆర్.ఎస్‌ను వినియోగించు కోవా లని, తమ అభిప్రాయాలను




తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకుసహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి. ఆర్.ఎస్‌లో అర్జీలుఅందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.

# లేపాక్షి ఆలయ అభివృద్ధి ఎప్పుడు?



- వీఐపీల స్వాగతాలకే పరిమితమా? అభివృద్ధి పనులపై భక్తుల్లో పెరుగుతున్న ప్రశ్నలు
- పూర్వ వైభవం లేపాక్షి ఆలయానికి దక్కేనా?
- ఆలయ చైర్మన్ పదవి ఆలయ అభివృద్ధిక లేక సొంత ప్రయోజనాలకా?

**లేపాక్షి, సెప్టెంబర్ 20 (మనం న్యూస్):** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్ర పాపనాశేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై భక్తులు, స్థానికులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పర్యాటక ప్రోత్సాహక చర్యలపై ఆశించిన స్థాయిలో దృష్టి పడటం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆలయ చైర్మన్ వీఐపీలు, రాజకీయ నాయకులు, అధికారులను కలవడం, ఆలయానికి వచ్చే ప్రముఖులకు స్వాగతం పలకడం, సన్మానాలు చేయడానికే పరిమితమవుతున్నారనే విమర్శలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. అయితే ఆలయ అభివృద్ధి పనుల ప్రణాళికలు, భక్తుల సౌకర్యాల మెరుగుదల, మౌలిక వసతుల కల్పనపై చైర్మన్ స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రముఖుల సన్మానా లతో అభివృద్ధి సాధ్యమా? లేపాక్షి ఆలయానికి దేశ, విదేశాల నుంచి భక్తులు, పర్యాటకులు వస్తుం టారు. ఇంతటి చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఆల యానికి అవసరమైన అభివృద్ధి పనులు వేగవంతం చేయడం, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిొంచడం, ఆలయ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవడం అత్యవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. ఆలయ చైర్మన్ ఇకనైనా సన్మానాలు, స్వాగత కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండాఆలయఅభివృద్ధిపైప్రత్యేక దృష్టి సారిస్తారా? భక్తుల సమస్యలను పరిష్కరిం చేందుకు కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తారా? లేపాక్షి ఆలయం అభివృద్ధి పథంలో ఎప్పుడు ముందుకు సాగుతుంది? అనే ప్రశ్నలకు ఆలయ యాజమాన్యం సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

## 22న జరిగే గ్రామ దేవత శ్రీ చోళమాంభదేవి మహోత్సవంను జయప్రదం చేయండి

– ఆలయ కమిటి చైర్మన్ ఎఎం శివకుమార్ గౌడ్



**అమరాపురం, సెప్టెంబర్ 20,మనంన్యూస్:** ఇదే నెల 22న జరిగేఅమరాపురం గ్రామ దేవత శ్రీ చోళమాంభదేవి బాద్రపద మాసంమహోత్సవంను జయప్రదంచేయాల్సిందిగాశ్రీ చోళమాంభదేవి ఆలయ కమిటి చైర్మన్ ఎఎం శివకుమార్ తెలిపారు. ఆదివారంఅయన మాట్లాడుతూబాద్రపద మాసం సందర్భంగా శ్రీ చోళమాంభదేవి అమ్మ వారిని మంగళవారం శ్రీ మారమ్మ హారతి ఉత్సవంలో భాగంగా ఉదయం 8.30 గంటలనుండి, 9గంట నుండి దేవస్థానం నుండి ఊరేగింపుగా అమ్మ వారిని దిన్నెగుడి వద్దకు తీసుకునివెళ్లి అక్కడ శ్రీ చోళ´మాంభ దేవికి ప్రత్యేకపూజలు నిర్వహించడంజరుగుతుందనిఅయన వివరించారు. కావున గ్రామ పెద్దలు,యజమానులు, కైవాడస్తులు, పుల్లీకుంట,మద్దనకుంట,వీరాపురం,బంగారుపాళ్యంగ్రామాలకుచెందినసకల భక్తజనులుహాజరై అమ్మవారికృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయకమిటి చైర్మన్ ఎఎం శివకుమార్ కోరారు.

## మడకశిర జక్కేపల్లిలలో ఘనంగా వినాయక నిమజ్జన సంబరాలు

– ముఖ్య అతిథులుగా రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ అధ్యక్షుడు అనంతరాజులు






**మడకశిర, సెప్టెంబర్ 20,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని బేగార్లపల్లి క్రాస్ వద్దగల కుంచిటిగర కల్యాణ మండపంలో కుంచిటిగర సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కెంపే గౌడ శ్రీ గణపతి, అదేవిదంగా మడకశిర మండలం, మె ళవాయి పంచాయతీ జక్కేపల్లి గ్రామంలోని శ్రీ వినాయక నిమజ్జన కార్యక్రమం వేడుకలను ఆదివారం అంగ రంగా అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా రాష్ట్ర కుంచిటి వక్కలిగాకార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీ నారాయణ, కుంచిటిగరసంఘం అధ్యక్షుడు బి. అనంతరాజులు హాజరయ్యారు. కుంచిటి వక్కలిగ సోదరులు, జక్కేపల్లి గ్రామ ప్రజలు, యువతతో కలిసి వారు శ్రీ గణేష్ నిమజ్జన సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కుల బాశీదవులకు, సకల భక్త జనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ఐక్యతకు ప్రతీక అన్నారు. గ్రామాల్లో ఇలాంటి ఉత్సవాలు జరపడం ఎంతో సంతోష దాయకమన్నారు. కుంచిటిగరకల్యాణ మండపంలోశ్రీనాడప్రభు కెంపే గౌడ గణేష్ ఉత్సవ కమిటి నిర్వాహకులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మహామంగళహారతి,తీర్థప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో నాడ ప్రభు కెంపేగౌడ గణేష్ ఉత్సవ కమిటి నిర్వాహకులు, కుంచిటిగర సోదరులు,యూత్స్, జక్కే పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## చినుకు నేల కురిసింది...చిగురిస్తున్న ఆశలు...!

- నెలల నిరీక్షణకు తెర.. వర్షంతో రైతులు, ప్రజల్లో ఆనందం
- గాలివానకు విరిగిపడిన చెట్టు.. రహదారిపై నిలిచిన వర్షపు నీరు



**ధర్మవరం సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** మబ్బులమేఘాలతోఊరిస్తున్న మేఘాలు ఒకవైపు... మరొకవైపు భానుడి ప్రతాపంతో ప్రజలు రోడ్లు పైకి రావాలంటే ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఉలిక్కిపడినట్లు.. చినుకు నేల జారడంతో... అందరి హృదయాల్లో మనసు కాస్త ఉపశమనంతో పాటు ఆశలు చిగురిస్తున్నాయి. నెలలుగా వర్షం కోసం ఎదురుచూస్తున్న ధర్మవరం పట్టణ ప్రజలు, రైతులకు రాత్రి కురిసిన వర్షం ఊరటనిచ్చింది. ఒక్కసారిగా వర్షం కురవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది.

గాలివానకు విరిగిన చెట్టు...వర్షంతో పాటు వీచిన ఈదురుగాలులకు జీవానంద పాఠశాల సమీపంలోని రోడ్డుపై పెద్ద మొక్క విరిగి పడింది. దీంతో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానికులు స్పందించి రోడ్డుపై పడిన చెట్టు కొమ్మలను తొలగించారు.

రహదారిపై వర్షపు నీరు...ధర్మవరం నుంచి పుట్టపర్తికి వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరు పెద్దఎత్తున నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారిపై నీరు నిలవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మొత్తంగా రాత్రి కురిసిన వర్షం పట్టణ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. వర్షాలు మరింతగా కురిసి పంటలకు అనుకూల పరిస్థితులు ఏర్పడాలని రైతులు ఆకాంక్షిస్తున్నారు.



## కుడ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

ఆర్యవైశ్య సమాజ ఐక్యత, అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి



**పెనుకొండ సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** పెనుకొండకు విచ్చేసిన కుడ చైర్మన్, ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు పెనుకొండ ఆర్యవైశ్యసమాజం ఆధ్వర్యంలో ఘనసన్మానంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు వాసవి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆర్యవైశ్యసమాజ ఐక్యత,అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన పలుఅంశాలపై నాయకులు చర్చించారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్యల సంక్షేమం,సమాజ బలోపేతానికిఅవసరమైన చర్యలపైపరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యాడికి నాగరాజు,అధ్యక్షులు సుధాకర్ గుప్తా, శబరిష్, శ్రీకాంత్, నంజప్ప, మైలవరం సూర్యనారాయణ, వెంకటేష్, ఆది శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతం చేద్దాం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాల్యం రామసుబ్బమ్మ



**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 20 మనంన్యూస్ :** రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ సూచనలతో నందమూరి తారక రామారావు, పేదల పెన్నిధి మాజీ మంత్రి పరిటాల రవీంద్ర కాస్య విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి రేపు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న యువగళం రథసారథి, రాష్ట్ర ఐటి మరియు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బాల్యం రామసుబ్బమ్మ టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాల్యం రామసుబ్బమ్మ మాట్లాడుతూ... ప్రజల సేవకు, తెలుగు ప్రజా ఆత్మగౌరవానికి ప్రతిక నందమూరి తారక రామారావు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలను ఆవిష్కరణ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం తెలుగుదేశం కుటుంబ సభ్యులు,ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్, పరిటాల అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

– ఆధ్యాత్మిక నిర్మాణంలో దాతృత్వం చాటుకున్న ఈ. సాయికృష్ణ

**లేపాక్షి,సెప్టెంబర్ 20 మనంన్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి ఈ. శ్రీనివాసులు కుమారుడు ఈ. సాయికృష్ణ రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక విరాళాన్ని అందించి తన భక్తి, దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న గ్రానైట్ పనుల కోసం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంలో తనవంతు భాగస్వామ్యాన్ని అందించిన సాయికృష్ణను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. దేవాలయ నిర్మాణానికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక అభివృద్ధికి బలాన్నిస్తాయని తెలిపారు. సాయికృష్ణ కుటుంబానికి అయ్యప్ప స్వామివారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.








## ఇంజక్షన్ తర్వాతే పరిస్థితి విషమించింది! ఎనుములపల్లి పీహెచ్‌సీలో వ్యక్తి మృతి

**–వైద్యంపై కుటుంబ సభ్యుల అనుమానాలు.. కలెక్టర్ విచారణకు డిమాండ్**

**–మృతుని కుటుంబం నిరుపేద.. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**

**పుట్టపర్తి, సెప్టెంబర్ 19: మనం న్యూస్:** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనపై కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు ఇచ్చిన ఇంజక్షన్ల అనంతరం పరిస్థితి ఒక్కసారిగా విషమించి రాము (42) మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నల్లమాడ మండలం వంకరకుంట గ్రామానికి చెందిన రాము తన భార్య నారాయణమ్మ, పిల్లలతో కలిసి వినాయక చవితి పండుగ సందర్భంగా వారం రోజుల క్రితం ఎనుములపల్లిలోని బంధువుల ఇంటికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమంలోనూ చురుగ్గా పాల్గొన్న రాము, అనంతరం ఒళ్లు నొప్పులు ఉన్నాయని ఇంట్లో ఐక్లోఫినాక్, డోలో–650 మాత్రలు వేసుకున్నాడని చెప్పారు. సుమారు గంట తర్వాత శరీరమంతా దద్దుర్లు రావడంతో కుటుంబ సభ్యులు ఉదయం 10.30 గంటల సమయంలో ఎనుములపల్లి పీహెచ్‌సీకి తీసుకెళ్లినట్లు తెలిపారు. పీహెచ్‌సీలో వైద్యులు డాక్టర్ గాయత్రి, డాక్టర్ వైష్ణవి రామును పరీక్షించి దద్దుర్లు తగ్గేందుకు అవిల్ ఇంజక్షన్, ఫిట్స్ రావడంతో డయాజిపం ఇంజక్షన్ ఇచ్చినట్లు వైద్య సిబ్బంది తెలిపారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే ఇంజక్షన్ ఇచ్చిన సుమారు 20 నిమిషాల్లోనే ఫిట్స్ రావడంతో పరిస్థితి విషమించి రాము మృతి చెందాడని వారు ఆరోపిస్తున్నారు.రాము మృతికి అసలు కారణంపై స్పష్టత రావాల్సి ఉందని కుటుంబ సభ్యులు అంటున్నారు. పాత్రికేయులు వైద్యాధికారిని వివరణ కోరిన సమయంలో మరణానికి సంబంధించి భిన్నమైన సమాధానాలు వచ్చినట్లు వారు ఆరోపించారు. మృతుడికి మద్యపాన అలవాటు లేదని కుటుంబ సభ్యులు స్పష్టం చేస్తుండగా, వైద్యాధికారి మాత్రం మద్యం సేవించినట్లు చెప్పారని బంధువులు పేర్కొన్నారు. దీంతో మృతికి అసలు కారణంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.అయితే రాము మృతికి ఇంజక్షన్ కారణమా? లేక అప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యల వల్ల పరిస్థితి విషమించిందా? అన్నది వైద్యపరమైన విచారణలో తేలాల్సి ఉంది. దీనిపై ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.రాము ఆకస్మిక మృతితో భార్య నారాయణమ్మ, పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబమని, కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న రాము మృతి చెందడంతో వారి జీవనం ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు.తమకు జరిగిన పరిస్థితి మరెవరికీ ఎదురుకాకుండా పీహెచ్‌సీలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యత ఏ స్థాయిలో ఉందో నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని మృతుని కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించాలని వేడుకున్నారు.





## కదిరిలో వైభవంగా కనసాగిన గణేష్ శోభాయాత్ర

**– గణేష్ శోభాయాత్రలో పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట**

**– పటిష్ట బందోబస్త్ నడుమ సాగిన వినాయక నిమజ్జనం**

**కదిరి,సెప్టెంబర్20మనంన్యూస్:**–కదిరి పట్టణంలో నిర్వహించిన గణేష్ శోభాయాత్రలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుని ఆశీస్సులు పొందారు.అనంతరం భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గణేష్ శోభాయాత్రను ఎమ్మెల్యే ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.కదిరి పట్టణ ప్రజలు శోభయాత్రలో పాల్గొనడానికి పెద్దసంఖ్యలో పాల్గొని దేవిన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి,ఆర్డీవో ఆవుల కళావతి డీఎస్పీ శివనారాయణ స్వామి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఉత్సవ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు కేశవరెడ్డి, కృష్ణమోహన్ నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. పటిష్ట బందోబస్తును డీఎస్పీ శివన్నారాయణ స్వామి కదిరి టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. నిమ్మజ్జన ఏర్పాట్లును కదిరి దేవరచెరువులో ఏర్పాట్లును ఎమ్మెల్యే ఘనంగా నిర్వహించడం జరిగింది.పట్టణ వచ్చిన సందర్భంగా దేవర చెరువు ప్రాంతాన్ని ఆహ్లాదకర వాతావరణంలో ప్రజలు తిలకించడానికి సర్వాంగా సుందరంగా నిర్వహించారు.





## ప్రభుత్వ భూములకు రక్షణ ఎక్కడ?

**– కబ్జాకు గురైన భూములు బయటపెట్టాలి: జేఏసీ నాయకులు**

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, చెరువు పోరంబోకు, గుట్ట పోరంబోకు భూములు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. పేదలకు పంచాల్సిన భూములను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అక్రమార్కులు సర్వే రాళ్లు పీకేసి, జెసిబిలతో చదును చేసి సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి కొందరు రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే, ప్రభుత్వ ఆస్తులపై సొమ్ము చేసుకుంటున్నారు. ఇది చాలా దుర్మార్గం.

## పట్టణంలోని ముస్లింలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ చేరికలు

**వైసీపీని వీడి టీడీపీలో చేరిన 26వ వార్డు ముస్లిం మైనార్టీ కుటుంబాలు**



**కదిరి, సెప్టెంబర్20మనంన్యూస్:**–తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కదిరి పట్టణం 26వ వార్డుకు చెందిన ముస్లిం మైనార్టీలకు చెందిన 10 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో ఆదివారం పార్టీలో చేరిన వారిని టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల విశ్వాసంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పనిచేస్తున్నారని, ఆయన నాయకత్వంలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు.



## ఆ గురుకులంలో ఏమి జరుగుతోంది ?

**నార్పల సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల యందు బియ్యం సరుకులు పక్కదారి మళ్లింపుపై పలు పత్రికలలో వచ్చిన కథనాలపై త్రీమెన్ కమిటీ అయిన రాష్ట్ర బీసీ రెసిడెన్షియల్ డిప్యూటీ సెక్రటరీ సుభాషిణి దేవమ్మ , అనంతపురం జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారీ బీసీ రెసిడెన్షియల్ జిల్లా కన్వీనర్ ఆశ్రత్ వలి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు మీడియా వారిని లోపలకి అనుమతించకుండానే నిర్వహించడం విశేషం. ఈ సంఘటనపై వామపక్ష సంఘాలైన ఎమ్మార్పీఎస్, సిపిఐ, వైయస్సార్సీపి, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఎదుట నిరసనకు దిగారు. పాఠశాలలో జరిగిన అవినీతిపై ఇప్పటివరకు మీడియా ముందుకు రాకుండా మొహం చాటేసిన ప్రిన్సిపల్ వెంటనే మీడియా వారికి మరియు తల్లిదండ్రులకు జరిగిన అవినీతిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే త్రీ మెన్ కమిటీ ముందర పాఠశాల ప్రిన్సిపల్ అమీనా బేగంకి అనుకూలమైన పిల్లల తల్లిదండ్రులతో తాను చేసిన మంచితనం గురించి చెప్పించడం గమనార్హం. త్రీ మెన్ కమిటీ ముందర అంతేకాకుండా అనుకూలంగా వున్న విద్యార్థినిలతో ప్రిన్సిపాల్ ఎంతో మంచిదని లేఖ రాపించారు. గమ్మత్తైన విషయం ఏమిటంటే విద్యార్థులకు మార్కులు తక్కువ అయితే ఒక మార్కు చొప్పున రెండు దెబ్బలు కొడతారని, అసలు విద్యార్థులను కొట్టడానికి వీరికి ఏమి హక్కు ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపల్ ని ప్రశ్నించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ప్రభుత్వం ఇచ్చిన బియ్యానికి పక్కదారి మళ్లించడం ఎక్కడి న్యాయమని అలాగే అవినీతికి పాల్పడిన ప్రిన్సిపాల్ ను మరియు ఇది అవినీతిలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరిని స్కూల్ నుంచి తీసివేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు అధికారులను కోరారు. వీడియోలు సరుకులు పక్కదారు మళ్లింపులో స్పష్టంగా కనిపించినప్పటికీ తనిఖీకి వచ్చిన త్రీ మెన్ కమిటీ వారు అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్ సస్పెండ్ చేస్తారు లేక ప్రిన్సిపాల్ కి అండగా నిలుస్తారు వేచి చూడాలి.





## శిల్పారామంలో జడ్పీ బాలికల నృత్య సోయగాలు

**–శాస్త్రీయ, జానపద నృత్యాలతో అలరించిన విద్యార్థినులు..**
**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

**పుట్టపర్తి, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** సంప్రదాయ కళలకు పుట్టినిల్లు శిల్పారామం వేదికగా మారగా.. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. శాస్త్రీయ, జానపద నృత్యాల సమ్మేళనంతో విద్యార్థినులు తమ కళా ప్రతిభను చాటుతూ ఆద్యంతం ఆకట్టుకున్నారు. పుట్టపర్తి శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సాంస్కృతిక కళా వేదికపై ప్రత్యేక నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వివిధ నృత్యాంశాలను ప్రదర్శించారు. చంద్రముఖి, కాంచన, ఇరుముడి కట్టు, ఉత్తాచేతుల తదితర నృత్య అంశాలను విద్యార్థినులు ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. అంజలి, రామాదేవి, హైనవి, ప్రణతి, చరిత, జీవని, తనూషా తమ నృత్య ప్రతిభతో అలరించారు. సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు వేదికగా నిలుస్తున్న శిల్పారామంలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమాన్ని వీక్షించిన ప్రేక్షకులు విద్యార్థినుల ప్రతిభను అభినందించారు.



# ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు

**–ప్రజా సమస్యలకు పీజీఆర్ఎస్ వేదిక –రెవెన్యూ భవన్‌లో అర్జీల స్వీకరణ..**

**పుట్టపర్తి, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మార్గం చూపే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం పుట్టపర్తిలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్ (ఎస్.ఆర్. శంకరన్ హాల్)లో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లోనూ సోమవారం ఉదయం పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సేవలు, పెండింగ్ సమస్యలు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై అర్జీలు సమర్పించవచ్చున్నారు. సమస్యకు సంబంధించిన ఆధారాలను జతచేసి స్పష్టమైన వివరాలతో అర్జీ అందజేయాలని సూచించారు.

పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసేందుకు తప్పనిసరిగా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. 'మీకోసం' వెబ్‌సైట్ ద్వారా ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చున్నారు. నమోదు చేసిన అర్జీ ఏ దశలో ఉందో, పరిష్కార ప్రక్రియ ఎంతవరకు వచ్చిందో కూడా ఆన్‌లైన్‌లో తెలుసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.అర్జీల పరిష్కార స్థితిగతులపై సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. అర్జీ నమోదు అనంతరం దాని పరిష్కార ప్రక్రియపై సందేహాలు ఉన్నా టోల్‌ఫ్రీ సేవల ద్వారా వివరాలు తెలుసుకోవచ్చున్నారు.

పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న సేవలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు సేవలు పొందిన అనంతరం తమ మొబైల్ ఫోన్






ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సేవలపై తమ స్పందనను నమోదు చేయవచ్చున్నారు. ప్రజల అభిప్రాయాల ఆధారంగా సేవలను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.జిల్లా, మండల స్థాయిలోని పీజీఆర్ఎస్ కేంద్రాల వద్ద క్యూఆర్ కోడ్లు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా అర్జీలు, దరఖాస్తులు, సర్వేలు స్వీకరించే కౌంటర్ల వద్ద కూడా క్యూఆర్ కోడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రత్యక్షంగా అర్జీ సమర్పించలేని వారు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు చేసుకుని, అవసరమైతే 1100 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా దాని స్థితిగతులను తెలుసుకోవచ్చున్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు పీజీఆర్ఎస్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు

## ఘనంగా తిక్కస్వామి వీధి గణేష్ నిమజ్జనం







**నార్పల సెప్టెంబర్ 20 మనం న్యూస్** స్థానిక తిక్క స్వామి వీధిలో వాల్మీకి యువత ఆధ్వర్యంలో ఏడవ రోజున గణేష్ నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ లడ్డూని వేలంపాట నిర్వహించగా లడ్డుని సుంకులమ్మ గారి శివ 41 వేల రూపాయలకు దక్కించుకున్నారు. గతంలో లడ్డు వేలంలో 35 వేల రూపాయలు దక్కించుకోవడం విశేషం. లడ్డూను దక్కించుకున్న శివ కుటుంబ సభ్యులను వాల్మీకి యువత ఘనంగా సత్కరించి మేళ తాళాలతో వారి స్వగృహానికి తీసుకెళ్లారు. అనంతరం స్వామివారిని మేల తాళాలతో, డీజే సౌండ్ సిస్టం తో నృత్యాలను ప్రదర్శిస్తూ నిమజ్జనం చేశారు.

## నిమజ్జనానికి విచ్చేసిన భక్తులకు ఎమ్మెల్యే ప్రత్యేక విందు

**– ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

**కదిరి, సెప్టెంబర్20మనంన్యూస్:–** వినాయక నిమజ్జన కార్యక్రమానికి కదిరి దేవరచెరువు వద్దకు విచ్చేసిన భక్తులకు కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా జర్మన్ టెంట్లు ఏర్పాటు చేసి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో రుచికరమైన విందు భోజనాలను ఏర్పాటు చేశారు. భక్తులతో పాటు నిమజ్జన కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి కూడా ప్రత్యేకంగా భోజన సదుపాయం కల్పించారు. వినాయక నిమజ్జనం కోసం దేవరచెరువు వద్దకు వచ్చిన భక్తులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లను అభినందించారు. "ఇంత పెద్ద ఎత్తున భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భోజనాలు అందించడం చాలా సంతోషంగా ఉంది. ఇటువంటి కార్యక్రమాన్ని ఎన్నడూ చూడలేదు" అంటూ భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టారు. భక్తులకు సేవ చేయడం ద్వారా వినాయకుని ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.








## పురం వినాయక నిమజ్జనంలో వెల్లువెత్తిన దాతృత్వం

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 20.** హిందూపురం పట్టణంలో ఈ నెల 14 వ తేదీ నుండి కొలువుదీరిన విగ్నేశ్వరుడు ఆదివారం పురవీధుల గుండా ఊరేగుతూ గుడ్డం కోనేరులో నిమజ్జనం అవుతున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తాదులు పట్టణంలో అశేష జనసందోహం ఏర్పడింది. అయితే భక్తాదులందరికి పట్టణంలోని పలు సేవాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు,వాణిజ్య సంస్థలు, దాతలు ముందుకు వచ్చి భక్తాదులకు అన్నప్రసాదాలు, త్రాగునీరు అందించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజా సంఘాలు, సేవా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సముదాయాలు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కోవలో ఇక వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం సందర్భంగా 75 వేల మంది భక్తాదులకు రెండు రోజులపాటు అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు చారుకీర్తి, బాబులాల్ ,ఆర్ఎస్ నాగేంద్ర, మిశ్రీమల్, ముదిరెడ్డిపల్లి గురువు రామాంజనేయులు, మాంగిలాల్ , మాన్ సింగ్,ప్రకాష్ ,బాలు ,బాలాజీ, అరవింద్ పేర్కొన్నారు. 6 వేల కేజీల బియ్యంతో రెండున్నర టన్నుల తర్కారి,ఒకటిన్నర టన్ను ఆయిల్, ఒకటన్ను మసాలాలతో వండిన అన్న ప్రసాదాలు భక్తాదులకు పంపిణీ చేశామన్నారు. పట్టణంలోని నడిబొడ్డున మరియు గుడ్డం రంగనాథస్వామి దేవాలయం సమీపానగల కోనేరు దగ్గర ఆదివారం మరియు సోమవారం భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అంతే కాకుండా 1200 మంది పోలీస్ యంత్రాంగానికి మూడు పూటల భోజనం అందించడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ యంత్రానికి, మున్సిపల్ సిబ్బందికి కూడా భోజనాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి ఏడాది వినాయక నిమజ్జనం సందర్భంగా గడచిన 32 ఏళ్లుగా తొలి ఏడాది 50 కేజీల బియ్యంతో ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం ఈ ఏడాది 6,000 క్వింటాళ్ల బియ్యంతో అన్నప్రసాదాలు పంపిణీ చేస్తుండడం సంతోషం ఉందని సభ్యులు పేర్కొన్నారు. దాతలకు భక్తాదులు, పట్టణ ప్రజలు అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే నేపథ్యంలో పెనుకొండ రోడ్డులో ఎస్వీఆర్ బిల్డింగ్ సముదాయభవనంలో ఉన్న వ్యాపారస్తులు సామూహికంగా భక్తాదులకు, అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.ఆ భవనంలోని పశువుల మందుల దుకాణం నిర్వహిస్తున్న కుళ్ళాయమ్మ గారి సూర్యనారాయణ కుటుంబ సభ్యులు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఆ కుటుంబ సభ్యులు సూర్యనారాయణ శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా, గురుపూర్ణిమ రోజున ,పట్టణంలోని పేట వెంకటరమణ స్వామి బ్రహ్మరథోత్సవం సమయంలోను అదే విధంగా ఎటువంటి పర్వదినాల్లో కూడా పట్టణ ప్రజలకు అన్నప్రసాదాలు పంపిణీ చేయడం ఆ కుటుంబానికి దేవుడు ఇచ్చిన వరంగా పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా రాబోవు రోజుల్లో నియోజకవర్గ ప్రజలకు తమ వంతుగా సేవలందిస్తామని ఈ సందర్భంగా సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇక స్థానిక పట్టణం కూరగాయల మార్కెట్ సముదాయ భవనం ఎదురుగా వేప చెట్టు కింద వెలసిన గణపతి గుడి ప్రక్కన ఆదివారం వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తాదాలకు దాసప్ప గారి స్వర్గీయ వెంకటరాయప్ప కుటుంబ సభ్యులు టీవీఆర్ రామాంజనేయులు, టీవీఆర్ మునిరాజు ,టిపి నాగరాజు కుటుంబ సభ్యులు అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పూర్వీకులు స్వర్గీయ దాసప్ప, స్వర్గీయ వెంకటరాయప్ప కాలం నుండి ఇదే ప్రదేశంలో ఇటువంటి అన్నదాన సేవా కార్యక్రమాలు,పెసరబేడలు --పానకం భక్తాదులకు అందిస్తూ ఉన్నామని పేర్కొన్నారు.వినాయక నిమజ్జనం సందర్భంగా 5 క్వింటాళ్ల బియ్యంతో వండిన తీపి వంటకాలను ఆదివారం రాత్రి పొద్దు పోయే వరకు అందించారు. అదే విధంగా శ్రీ పేటవెంకటరమణస్వామి బ్రాహ్మరథోత్సవం సందర్భంలోనూ, శ్రీరామనవమి పర్వదినం రోజులలోనూ భక్తాదాలకు తమ వంతుగా అన్న ప్రసాదాలు ,త్రాగునీరు పానకం పెసరబేడలు అందిస్తున్నామని తెలిపారు. రాబోవు కాలంలో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు ఆ భగవంతుని కృపతో అందించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు . వీరే కాక వినాయక నిమజ్జనంలో పాల్గొనే భక్తులకు గుర్నాథ్ సర్కిల్లో రెడ్డి హోటల్ ఫ్రెండ్స్ టీం ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తాదులకు మెడికల్ స్టోర్ కలిపి శివ ఫ్రెండ్స్ బృందం మజ్జిగ , త్రాగునీరు పంపిణీ చేశారు.

# అంగరంగ వైభవంగా పురవీధుల్లో గణనాథుల శోభాయాత్ర..









**– హెలికాప్టర్‌తో పుష్పవర్షం.. డీజేలకు స్టెప్పులేసిన భక్తులు**
**– గరిడి గణపతికి 50 ఏళ్లు పూర్తి.. ఎన్టీఆర్ సర్కిల్‌లో కనువిందు చేసిన పుష్పాభిషేకం**

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 20:** హిందూపురం పట్టణంలో గణేష్ నిమజ్జన వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా కొనసాగాయి. వినాయక చవితి సందర్భంగా ఈ నెల 14వ తేదీ నుంచి ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులు ఆదివారం తమ మండపాల నుంచి నిమజ్జనానికి తరలివెళ్లాయి. పట్టణంలోని ప్రధాన రహదారులు, పురవీధులు గణనాథుల శోభాయాత్రలతో సందడిగా మారాయి. వివిధ ఆకారాలు, ప్రత్యేక అలంకరణలతో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు ఊరేగింపుగా నిమజ్జన కేంద్రాల వైపు కదిలాయి.

**గడ్డం కోనేరు వద్ద గంగాపూజ**

నిమజ్జనానికి తరలివచ్చిన గణనాథులకు గడ్డం కోనేరు వద్ద ప్రత్యేక గంగాపూజ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, వీరయ్య పాల్గొన్నారు. గంగాపూజ అనంతరం గణనాథులను నిమజ్జనానికి తరలించారు.

**డీజేలకు స్టెప్పులేసిన భక్తులు**

గణేష్ శోభాయాత్రలో యువతతో పాటు మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డీజే సంగీతం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పురవీధులు సందడిగా మారాయి. గణనాథుల ముందు భక్తులు నృత్యాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. శోభాయాత్రను తిలకించేందుకు పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి, కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

**గరిడి గణపతికి 50 ఏళ్లు.. హెలికాప్టర్‌తో పుష్పవర్షం**

హిందూపురం రైల్వే రోడ్డులో ప్రతిష్ఠించిన గరిడి గణపతి ఉత్సవాలకు ఈ ఏడాది ప్రత్యేకత సంతరించుకుంది. గరిడి గణపతి ప్రతిష్ఠకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గణనాథుడిపై హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించారు. ఆకాశం నుంచి పూల వర్షం కురుస్తున్న దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎన్టీఆర్ సర్కిల్ పరిసర ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు, భక్తులు చేరుకుని తిలకించారు.

**వివిధ రూపాల్లో గణనాథులు**

పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో వారం రోజుల పాటు ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ఆకారాలు, విభిన్న అలంకరణలతో ఏర్పాటు చేసిన గణనాథులు శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఒక్కో మండపం నుంచి బయలుదేరిన గణనాథులతో హిందూపురం పురవీధులు గణేష్ నామస్మరణతో మార్మోగాయి.

**భక్తులకు సేవలందించిన దాతలు**

నిమజ్జన కార్యక్రమానికి తరలివచ్చిన భక్తుల కోసం పట్టణంలోని పలువురు దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మంచినీరు, పానీయాలు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంగా సోదరభావంతో భక్తులకు సేవలందిస్తూ దాతృత్వాన్ని చాటుకున్నారు.

**మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు**

నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు మున్సిపల్ అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. ప్రధాన రహదారుల్లో అవసరమైన చోట్ల ట్రీ కటింగ్, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, గడ్డం కోనేరు వద్ద నీటి సదుపాయం, లైటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున తెలిపారు. మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

**భారీ పోలీసు బందోబస్తు**

గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏఎస్పీ కె.వి. మహేష్ ఆధ్వర్యంలో బందోబస్తు కొనసాగింది. డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో కలిపి సుమారు 1,000 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్తుకు కేటాయించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ శోభాయాత్ర కొనసాగే ప్రాంతాల్లో పోలీసు బలగాలను మోహరించారు. అడిషనల్ ఎస్పీ కె.వి. మహేష్, డీఎస్పీ శివ నారాయణ స్వామి, సీఐలు అబ్దుల్ కరీం, ఆంజనేయులు, జనార్దన్, ప్రసాద్ బాబు తదితరులు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**శాంతియుతంగా నిమజ్జనం నిర్వహించాలి**

వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి, క్రమశిక్షణతో ప్రశాంతంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. నిమజ్జన శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

**రాత్రంతా కొనసాగనున్న నిమజ్జన సందడి**

హిందూపురంలో పెద్ద సంఖ్యలో గణనాథులు నిమజ్జనానికి తరలిరావడంతో శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలు సుదీర్ఘంగా కొనసాగే పరిస్థితి కనిపించింది. గణనాథుల సంఖ్య, భక్తుల భారీగా తరలిరావడంతో నిమజ్జన కార్యక్రమం సోమవారం రాత్రి వరకు కూడా కొనసాగే అవకాశం ఉందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. భక్తి, సంప్రదాయం, సోదరభావం, సేవా కార్యక్రమాల నడుమ హిందూపురం గణేష్ నిమజ్జన వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. గణపతి బప్పా మోరియా నినాదాలతో పట్టణం మార్మోగుతోంది.

# కుందుర్పిలో వ్యక్తి చనిపోయిన చివరికి గౌరవం లేదు...

**– చనిపోయిన తర్వాత కూడా ఇబ్బందులు అవమానం. – బతికినన్నాళ్ళు కష్టాలు ఇబ్బందులే..**
**–ఆరేళ్లుగా వినతి పత్రాలు సమర్పణ, ముందుకు కదలని అధికారులు.**



**కుందుర్పి , సెప్టెంబర్ 20, మనం న్యూస్:** ఇది చాలా బాధాకరమైన విషయం ఏమినగా ఏ వ్యక్తి అయిన చనిపోయిన తర్వాత కూడా గౌరవంగా ఖనం చేసే స్థలం లేకపోతే ఇంకా దారుణం ఏముంటుంది.మండలకేంద్రమైన కుందుర్పి గ్రామంలో వ్యక్తులు చనిపోయినా చివరికి గౌరవం లేదు. ఈనేపథ్యంలో కుందుర్పిలో వ్యక్తి చివరిగా అంతక్రియలు నిర్వహణకు ఆరడుగుల స్థలం కరువు అయిందని పేదల ఆవేదన వ్యక్తం చేశారు. కుందుర్పిలో మనిషి మృతి చెందితే ఖనం చేయడానికి కూడా స్థలం దొరకని దుస్థితి నెలకొంది. గత 6 ఏళ్లుగా నిరుపేద లు, పేదలు , సామాన్య ప్రజలు,తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గతంలో ఉన్న స్థలాన్ని గుమ్మటం వద్ద ఆస్థలవాసులు బంద్ చేసి పీకేశారు. కనీసం ఈ స్థలం శివాయ,లేక పట్టానా స్థలంమా సర్వే అధికారులు నిగ్గు తేల్చలేకపోతున్నారని జనులులో విమర్శలు ఉన్నాయి. కొత్త స్థలం నేటికి ఇవ్వలేదు. ఇదేనా ప్రజా పాలన అని మేదావులు, విద్యార్థులు, పలువురు జర్నలిస్టులు ,పౌరులు సామాన్య ప్రజలు పెదవి విరుస్తున్నారు.

గ్రామంలో సరైన శ్మశాన వాటిక లేకపోవడంతో చనిపోయిన మృతదేహాలను ఖనం చేయడానికి పేదలు నానా అష్టకష్టాలు పడుతున్నారు. సొంత ఊర్లో చోటు లేదు చివరికి వేరే ఊరిలో మృతి చెందిన శవాన్ని దహనం చేస్తున్న దుస్థితి నెలకొంది. అంటే పరిస్థితి ఏ స్థాయిలో వుందో ఇట్టే అవగతం అవుతుంది. ఇక మండల కేంద్రము లోనే ఇలావుంటే,గ్రామిణ ప్రాంతంలో గ్రామంలో ఏలా వుంటుందోమరి.ఇక్కడ స్థలం లేక చుట్టుపక్కల ఊర్లకు తీసుకెళ్లి ఖనం చేయాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.భవిషత్లో చివరికి వ్యక్తిని చనిపోయిన సొంత మట్టిలో కలిసే హక్కు లేకుండా పోతుంది అంటూ పౌరులు తీరుస్థాయిలో మండిపడుతున్నారు. తద్వారా అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గత ఆరేళ్ల అధికారులుకు వినతి పత్రాలు ప్రజలు ఇచ్చిన , పత్రికలలో వార్తలు అనేకం ప్రచురితమైన స్పందన శూన్యంని పలువురు మహిళలు కన్నీటి పర్యావంతం చెందారు. ఈ వార్త కథనం చదివితేనే చదివేందుకే గుండె బరువెక్కుతుంది అనడంలో అతిశయోక్తి లేదు. చనిపోయిన కొడుకును సొంత ఊర్లో పాత పెట్టలేని పరిస్థితి అంటే మాటల్లో చెప్పలేని బాధ. గతంలో గుమ్మటం శివాలయం వద్ద వున్న ఖననంచేసే స్థలంను బందు చేశారు.ఈ సమస్యపై పలుమార్లు తహశీల్దార్, శాసనసభ్యులు లకు వినతిపత్రాలు సమర్పించినా ఏవ్వరు అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వైట్ కలర్ నాయకులు ఓట్లు కోసం ఇంటివద్దకు వస్తారు అపుడు వీరిని నీలదీస్తామని అంటున్నారు. “బతికినన్నాళ్లు ఇబ్బందులు, చనిపోయిన తర్వాత కూడా ఇబ్బందులే” అంటూ పేదలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కుందుర్పిలో స్మశాన వాటికకు స్థలం కేటాయించి, ప్రహరీ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలులో ఐక్యత లేకపోవడం ఈ పరిస్థితిని రావడానికి కారణం.. ఇలాగే సొంత ఊరిలో సొంత మట్టిలో నొప్పి చనిపోతే కలిసే అప్పుడు కోల్పోవాల్సి వస్తుంది. ఏది ఏమైనా ఆరడుగుల స్థలం కోసం ధర్నాలు కార్యాలయం వద్ద చేసి తమ సమస్య పరిష్కరించుకొనాలిని ప్రజలు అనుకొంటున్నారు. మి సమస్యను పరిష్కరిస్తామని చెప్పుతున్నారు కానీ చేయడంలేదు.

# కార్యకర్తలే టీడీపీకి కొండంత బలం

**–కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది**
**–మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



**కొత్తచెరువు, సెప్టెంబర్ 20 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలమని, వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తచెరువు మండలంలో పర్యటించిన ఆయన పలువురు టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. బండ్లపల్లి పంచాయతీ చెన్నరాజుపల్లిలో ఇటీవల మృతి చెందిన టీడీపీ కార్యకర్త, స్టోర్ డీలర్ వెంకటేష్ తల్లి లక్ష్మీనరసమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమానికి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం టీడీపీ కార్యకర్త సుబ్బిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పల్లె రఘునాథ్ రెడ్డి.. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.టీడీపీ కార్యకర్తలు, నాయకులే పార్టీకి వెన్నెముకగా నిలుస్తున్నారని, వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వాములుగా ఉంటామని పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండలం టీడీపీ నాయకులు, కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ, సీనియర్ నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, రవి, రాజు, భాస్కర్, శ్రీనాథ్, హర్ష, నాయుడు, బాషా తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భక్తాదులకు అన్న ప్రసాదాల పంపిణీ.



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 20.** స్థానిక పట్టణం కూరగాయల మార్కెట్ సముదాయ భవనం ఎదురుగా వేప చెట్టు కింద వెలసిన గణపతి గుడి ప్రక్కన ఆదివారం వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తాదాలకు దాసప్ప గారి స్వర్గీయ వెంకటరాయప్ప కుటుంబ సభ్యులు టీవీఆర్ రామాంజనేయులు, టీవీఆర్ మునిరాజు ,టిపి నాగరాజు కుటుంబ సభ్యులు అన్న ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పూర్వీకులు స్వర్గీయ దాసప్ప, స్వర్గీయ వెంకటరాయప్ప కాలం నుండి ఇదే ప్రదేశంలో ఇటువంటి అన్నదాన సేవా కార్యక్రమాలు,పెసరబేడలు --పానకం భక్తాదులకు అందిస్తూ ఉన్నామని పేర్కొన్నారు.వినాయక నిమజ్జనం సందర్భంగా 5 క్వింటాళ్ల బియ్యంతో వండిన తీపి వంటకాలను ఆదివారం రాత్రి పొద్దు పోయే వరకు అందించారు. అదే విధంగా శ్రీ పేటవెంకటరమణస్వామి బ్రహ్మారథోత్సవం సందర్భంలోనూ, శ్రీరామనవమి పర్వదినం రోజులలోనూ భక్తాదాలకు తమ వంతుగా అన్న ప్రసాదాలు ,త్రాగునీరు పానకం పెసరబేడలు అందిస్తున్నామని తెలిపారు. రాబోవు కాలంలో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు ఆ భగవంతుని కృపతో అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.